GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం
మెయిన్

సంపుటి : 7 | సంచిక : 229 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | బుధవారం 12-02-2025 | పేజీలు : 3

## బీజేపీలోకి ఇద్దరు కాంగ్రెస్ నేతలు జంప్



**టీ మీడియా, ఫిబ్రవరి 11 , ఢిల్లీ:** స్థానిక ఎన్నికల వేళ తెలంగాణలో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. మాజీ ఎంపీ సీతారాం నాయక్, బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు డా. కల్యాణ్ నాయక్ నేతృత్వంలో తాజాగా ఇద్దరు కాంగ్రెస్ నాయకులు బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ ఢిల్లీలోని తన నివాసంలో పార్టీ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. బీజేపీలో చేరిన వారిలో సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు సభావత్ శ్రీనివాస్ నాయక్, మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి సభావత్ విజయ ఉన్నారు. కష్టపడి పనిచేస్తే తప్పక గుర్తింపు ఉంటుందని ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోదీ సర్కార్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాలకు ఆకర్షితులై కమలం పార్టీలో చేరడం ఆనందంగా ఉందన్నారు. ఇక రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని అరుణ మండిపడ్డారు. మహిళలకు ఉచిత బస్సు పథకం తప్పితే, కాంగ్రెస్ ఇచ్చిన ఏ హామీ కూడా సరిగా అమలు కావడం లేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ఇటీవల చేపట్టిన కులగణన తప్పులతడకగా ఉందని విమర్శించారు.

# మాదిగ, ఉపకులాలకు... మేలు చేసే లక్ష్యం



- సీఎం రేవంత్‌రెడ్డి
- మందకృష్ణ మాదిగ ధన్యవాదాలు

**టి మీడియా, ఫిబ్రవరి 11, హైదరాబాద్ బ్యూరో :** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ సిఫారసులను శాసనసభ ఆమోదించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ కలిశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, మాదిగ ఉపకులాల ప్రతినిధులతో కలిసి సీఎంతో సుమారు రెండు గంటలపాటు సమావేశమయ్యారు. ఎలాంటి న్యాయపరమైన చిక్కులు లేకుండా చేశాం : ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, సుప్రీంకోర్టు తీర్పు రాగానే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై అసెంబ్లీలో చర్చించామని గుర్తు చేశారు. రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా మేలు చేస్తామని, మాదిగ, మాదిగ ఉపకులాలకు మేలు చేసే లక్ష్యంతో ఉన్నామని పేర్కొన్నారు. కేబినెట్ సబ్‌కమిటీ, న్యాయకమిషన్ వేసి అధ్యయనం చేయించామని, వేగంగా నివేదిక తీసుకుని, కేబినెట్‌లో చర్చించి, అసెంబ్లీలో ప్రవేశపెట్టామని తెలిపారు. ఎలాంటి న్యాయపరమైన చిక్కులు లేకుండా చేశామని అన్నారు. కొన్ని లోపాలున్నాయి : ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేసినందుకు రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యేలకు మందకృష్ణ మాదిగ ధన్యవాదాలు తెలిపారు. సీఎంతో భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదికపై రాష్ట్ర ప్రభుత్వానికి కొన్ని సూచనలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే ఎస్సీ వర్గీకరణ చేశారని, ఇందులో సీఎం రేవంత్ రెడ్డి భాగస్వామ్యం అయ్యారని మందకృష్ణ మాదిగ అన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం 3 దశాబ్దాలుగా పోరాటం జరుగుతుందని గుర్తు చేశారు. అసెంబ్లీలో తీర్మానం చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపామని అన్నారు. ఎన్నో సందర్భాల్లో రేవంత్ ఎమ్మార్పీఎస్‌కు అండగా ఉన్నారని గుర్తు చేశారు. షమీమ్ అక్తర్ నివేదికను ఆలస్యం లేకుండా ఆమోదించారని, రిజర్వేషన్ శాతం విషయంలో కొన్ని లోపాలున్నాయని తెలిపారు. కులాల చేర్పులు మార్పుల్లో లోటుపాట్లపై వినతిపత్రం అందజేశామని అన్నారు. ఎస్సీ కుల్లాల్లో అత్యధికంగా 62 శాతం జనాభా ఉన్న మాదిగలను రిజర్వేషన్ శాతంలో అన్యాయం జరిగిందన్నారు. ఎస్సీ జనాభాలో రెండో స్థానంలో ఉన్న మాలలను జనాభా నిష్పత్తి కంటే ఎక్కువ శాతం రిజర్వేషన్ కేటాయించారని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తరహాలోనే ఏబీసీడీ వర్గీకరణ చేయాలని, చేవెళ్ల డిక్లరేషన్?లో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చినట్లు ఎస్సీ వర్గీకరణను 15 నుంచి 18 శాతం పెంచి వెంటనే అమలు చేయాలని మందకృష్ణ సీఎంను కోరారు. ఎస్సీ వర్గీకరణలో ఉన్న లోటుపాట్లను రేవంత్ రెడ్డి సరిదిద్దుతారని భావిస్తున్నామని ఆయన అన్నారు. మందకృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడుఎస్సీ వర్గీకరణ కోసం 3 దశాబ్దాలుగా పోరాటం జరుగుతుంది. అసెంబ్లీలో తీర్మానం చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు. ఎన్నో సందర్భాల్లో రేవంత్‌రెడ్డి ఎమ్మార్పీఎస్‌కు అండగా ఉన్నారు. షమీమ్ అక్తర్ నివేదికను ఆలస్యం లేకుండా ఆమోదించారు. రిజర్వేషన్ శాతం విషయంలో కొన్ని లోపాలున్నాయి. కులాల చేర్పులు మార్పుల్లో లోటుపాట్లపై వినతిపత్రం అందజేశాం.

## త్వరలోనే భూ భారతి

- కొత్త టెక్నాలజీతో మరిన్ని ఆప్షన్లు
- పలు ఆప్షన్లు చేర్చనున్న రెవెన్యూ శాఖ



**టి మీడియా, ఫిబ్రవరి 11, హైదరాబాద్ బ్యూరో :** కొత్త రెవెన్యూ చట్టం భూ భారతి జనవరి 9న రూపుదాల్చింది. ఈ కొత్త రెవెన్యూ చట్టాన్ని వీలైనంత త్వరగా అమల్లోకి తెచ్చేందుకు రెవెన్యూ శాఖ కసరత్తు చేస్తోంది. ఓవైపు దాని అమలుకు విధి విధానాలు రూపొందిస్తుండగా, మరోవైపు రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్ నేతృత్వంలో సాఫ్ట్‌వేర్ నిపుణులు చట్టానికి కొత్త సాంకేతిక రూపం ఇస్తున్నారు. ఈ కొత్త సాంకేతికతలో మండల స్థాయి నుంచి భూ పరిపాలన ప్రధాన కమిషనర్ వరకు అన్ని అంచెల్లో ఆప్షన్‌లు మొదలు అవసరమైన అంశాలను సాఫ్ట్‌వేర్‌కు జోడిస్తున్నారు. ఈ చట్టానికి సంబంధించిన అంశాలను న్యాయ నిపుణులు సునీల్ పర్యవేక్షిస్తుండగా, ధరణిలోని 33 మాడ్యూళ్లను ఆరుకు కుదించగా, పలు కొత్త ఆప్షన్‌లను చేర్చుతున్నారు.

### కొత్తగా అందుబాటులోకి వచ్చే సేవలు ఇవే

మ్యుటేషన్లపై ఆర్డీవో, కలెక్టర్లకు చేసుకునే అప్పీళ్లు, భూ సమస్యలు, నిర్దిష్ట సమయంలో మ్యుటేషన్ పూర్తి చేయకుంటే దానంతట అదే పూర్తయ్యేలా సాంకేతికలో మార్పులు చేశారు. పార్ట్-బి కింద ఉన్న వారికీ యాజమాన్య హక్కులు కల్పించే విధంగా సాంకేతికతలో మార్పులు చేయగా, దరఖాస్తుల సమర్పణ, విచారణ నివేదికలు, అప్పీళ్లు తదితర ఆప్షన్లు ఉండనున్నాయి. పహాణీలో ఎప్పటికప్పుడు ఉన్నతీకరణ చేపట్టేలా, పట్టాదారు పేరే కాకుండా మరికొన్ని వివరాలను నిక్షిప్తం చేసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నారు. దరఖాస్తు చేసుకున్నా, చేసుకోకపోయినా ప్రభుత్వమే ఎసైన్డ్, లావుణీ పట్టాదారులకు పూర్తిస్థాయి హక్కులు జారీ చేసేందుకు కూడా ఆప్షన్ ఉండనున్నాయి. ధరణిలో ప్రస్తుతం ఉన్న 45 రకాల సమస్యలకు కొత్త చట్టం అమలుల్లోకి వచ్చాక తహసీల్దార్లు మండల స్థాయిలో ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేయవచ్చు. ఇలా నమోదు చేస్తే జిల్లా స్థాయిలో కలెక్టర్ పరిష్కరిస్తారు. ఆ పరిష్కారంపై సంతృప్తి లేకపోతే ల్యాండ్ ట్రిబ్యునల్ లేదా సీసీఎల్ఏకు అప్పీల్ చేసుకునేలా ఆన్‌లైన్‌లో ఆప్షన్ ఏర్పాటు చేయనున్నారు.

### కొత్త చట్టంపై సెమినార్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన భూ భారతి చట్టంపై అవగాహన కల్పించేందుకు సెమినార్లను నిర్వహించాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నిర్ణయించినట్లు తెలుస్తోంది. దీనిలో భాగంగా 17, 18వ తేదీల్లో తొలి సెమినార్ హైదరాబాద్‌లో నిర్వహించడానికి రెవెన్యూ శాఖ సిద్ధమవుతోంది. ధరణి స్థానంలో తీసుకొచ్చిన కొత్త చట్టం ఆర్వోఆర్-2025, ఆర్వోఆర్ - 2020, భూ- భారతిపై సెమినార్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారని సమాచారం.

## కుంభమేళాకు వెళ్లొస్తుండగా...
# ఘోర ప్రమాదం

- 8 మంది దుర్మరణం



టీ మీడియా, ఫిబ్రవరి11,జబల్‌పుర్ : వారంతా హైదరాబాద్ నుంచి దాదాపు వెయ్యి కిలోమీటర్లు ప్రయాణించి ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాకు వెళ్లారు. అక్కడ పుణ్యస్నానాలు ఆచరించి ఇంటికి వెనుదిరిగారు. కానీ మార్గమధ్యలోనే మృత్యువు లారీ రూపంలో వారిని కబళించింది. ఉదయం 8 గంటలు. మధ్యప్రదేశ్ జబల్‌పుర్‌లోని సిహోరా ప్రాంతం. హైవే వంతెనపైకి రాంగ్‌రూటులో వచ్చిన సిమెంట్ లోడ్ లారీ ఎదురుగా వస్తున్న మినీ బస్సును ఢీకొట్టింది. ఈ ఘటనలో మినీ బస్సు తుక్కుతుక్కుగా మారి ఏడుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మరికొందరు దాంట్లో ఇరుక్కుపోయారు. వెంటనే స్పందించిన స్థానికులు క్షతగాత్రుల్ని రక్షించి సిహోరా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మరొకరు మరణించారు. మృతి చెందిన వారంతా ఏపీ వాసులుగా తొలుత భావించినా మృతదేహాల వద్ద దొరికిన ఆధారాలతో హైదరాబాద్ నాచారంలోని రాఘవేంద్రనగర్ వాసులుగా గుర్తించారు. ప్రమాదంలో నాచారానికి చెందిన శశికాంత్, మల్లారెడ్డి, రవిప్రకాశ్, సంతోష్‌కుమార్, డ్రైవర్ రాజుతో పాటు దిల్‌సుఖ్‌నగర్‌కు చెందిన ఆనంద్, తార్నాక వాసి టీవీప్రసాద్ అనే ఈ ఏడుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మరోకరు చికిత్స పొందుతూ మృతి చెందారు. మరొకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ దుర్ఘటనతో నాచారంలోని బాధితులు ఇళ్ల వద్ద విషాదఛాయలు అలుముకున్నాయి.

### ప్రయాణికులు క్షేమం

ఘటనా సమయంలో మినీ బస్సు వెనుకగా వచ్చిన తెలంగాణకు సంబంధించిన కారు సైతం ప్రమాదానికి గురైంది. అదృష్టవశాత్తూ కారులోని ఎయిర్ బ్యాగ్స్ తెరుచుకోవడంతో అందులోని ప్రయాణికులు క్షేమంగా బయటపడ్డారు. ప్రమాదానికి గురైన కారు వనపర్తి జిల్లా చిన్నమందడి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సూర్యచంద్రారెడ్డిదిగా గుర్తించారు. ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న సూర్యచంద్రారెడ్డి చేయి విరగ్గా అందులో ఉన్న మరో ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి.

### మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి

ఘటన విషయం తెలుసుకున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించడంతో పాటు మృతదేహాలను త్వరగా హైదరాబాద్ తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు వెల్లడించారు. ఘటనపై రంగారెడ్డి కలెక్టర్ జబల్‌పూర్ కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి ప్రమాద వివరాలపై ఆరా తీశారు. అనంతరం బాధిత కుటుంబసభ్యులను కూడా ఫోన్‌లో పరామర్శించారు. మేడ్చల్ అదనపు కలెక్టర్ సైతం బాధిత కుటుంబీకులతో మాట్లాడారు.

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి

రోడ్డు ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని గాయపడిన వ్యక్తికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. కేంద్రమంత్రి బండి సంజయ్, ఎంపీ ఈటెల రాజేందర్ సహా పలువురు రాజకీయ ప్రముఖులు ప్రమాద ఘటనపై విచారం వ్యక్తం చేశారు. మృతుల్లో ఒకరైన శశికాంత్ గచ్చిబౌలిలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నారు. అతనికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఆనంద్, సంతోష్‌లు బంగారం వ్యాపారులుగా పని చేస్తున్నారు. కుంభమేళాకు వెళ్లిన వీరిలో శశికాంత్, సంతోష్, నవీన్, ఆనంద్‌లు దగ్గరి బంధువులు కాగా మిగిలినవారు స్నేహితులని స్థానికులు తెలిపారు. మరో మృతుడు మల్లారెడ్డి నాచారం కార్తికేయనగర్ కాలనీ ప్రెసిడెంట్ గా ఉన్నారు.

## అంతర్జాతీయ కార్యాచరణ అవసరం

- ప్రపంచ దేశాలన్నీ కలిసి రావాలి
- ఏఐ యాక్షన్ సదస్సులో ప్రధాని మోదీ



**టీ మీడియా, ఫిబ్రవరి 11 ,ఢిల్లీ :** కృత్రిమ మేధస్సు పై అంతర్జాతీయ స్థాయిలో విధివిధానాలు, ప్రమాణాల రూపకల్పన దిశగా ప్రపంచ దేశాలు ఉమ్మడి కృషి చేయాలని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఏఐ నిర్వహణతో ముడిపడిన నైతిక నియమావళి, ఆ సాంకేతికతతో పొంచి ఉన్న ముప్పులను ఎదుర్కోవడంపై విలువైన సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మంగళవారం ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో 'ఏఐ యాక్షన్ సదస్సు'కు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్‌తో కలిసి సహ-సారథ్యం వహిస్తూ ప్రధాని మోదీ ప్రసంగించారు. 'ఏఐ' సాంకేతికతను ప్రత్యేకించి గ్లోబల్ సౌత్‌లో ఉన్న దేశాలకు అందేలా చూడాలన్నారు. ఆర్థికంగా, సాంకేతికంగా, నైపుణ్యాలపరంగా, ఇంధనవనరుల పరంగా వెనుకంజలో ఉన్న ఆయా దేశాలకు దన్నుగా నిలవాలని భారత ప్రధాని కోరారు. మేం (భారత్) సొంతంగా లార్జ్ ల్యాంగ్వేజ్ మోడల్‌ను అభివృద్ధి చేస్తున్నాం. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంలో ఈ కసరత్తు జరుగుతోంది. లార్జ్ ల్యాంగ్వేజ్ మోడల్‌ను మా దేశంలోని స్టార్టప్‌లు, పరిశోధకులకు చౌక ధరకు అందిస్తాం. మా దగ్గర ఉన్న విజ్ఞానాన్ని ప్రపంచ శ్రేయస్సు కోసం అందరితో పంచుకోవడానికి సిద్ధంగా ఉన్నాం' అని మోదీ వెల్లడించారు.

### ఓపెన్ సోర్స్ వస్థలు కావాలి

మానవజాతి భవిష్యత్ నిర్మాణంలో ఏఐ కీలక పాత్ర పోషిస్తుందన్నారు మోదీ. ప్రస్తుతం యావత్ ప్రపంచం ఏఐ ఉషోదయాన్ని కళ్లారా చూస్తోందని పేర్కొన్నారు. ఈ శతాబ్దంలో మానవ సమాజపు కోడ్‌ను ఏఐ రాస్తోందని కితాబిచ్చారు. 'మిగతా సాంకేతికతల కంటే ఏఐ భిన్నమైంది. అనూహ్య వేగంతో ఇది వికసిస్తోంది. వేగంగా దీన్ని అందరూ అందిపుచ్చుకుంటున్నారు. దేశాల సరిహద్దులతో సంబంధం లేకుండా దీని వినియోగం జరుగుతోంది' అని మోదీ తెలిపారు. ఏఐ వల్ల రాజకీయ, ఆర్థిక, భద్రత, సామాజిక రంగాల్లో పెనుమార్పులు వస్తున్నాయని ప్రధాని చెప్పారు. ప్రపంచ ప్రజలకు సంబంధించిన ఆరోగ్యం, విద్య, వ్యవసాయం వంటి రంగాల పురోగతికి ఏఐ తోడ్పడుతుంది. ఇందుకోసం ప్రపంచ దేశాలు నిపుణులను, వనరులను సమకూర్చుకోవాలి. దేశాలన్నీ కలిసి విశ్వసనీయమైన, పారదర్శకమైన ఓపెన్ సోర్స్ ఏఐ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలి' అని మోదీ పేర్కొన్నారు. ఏఐ వల్ల సైబర్ సెక్యూరిటీకి విఘాతం కలగకుండా, తప్పుడు సమాచార వ్యాప్తి జరగకుండా, డీప్ ఫేక్స్‌ను పర్యవేక్షించేలా యంత్రాంగాలను సిద్ధం చేసుకోవాలన్నారు.

### ఉద్యోగాలు పోతాయన్న భయం వద్దు

'ఏఐ వల్ల ఉద్యోగాలు పోతాయన్న ఆందోళన అక్కర్లేదు. సాంకేతికత వల్ల పనిచేసే తీరులో మార్పు వస్తుంది. కొత్త రకం ఉద్యోగాలు ఏర్పడతాయి. అంతే తప్ప పనిని కోల్పోవడం అనేది జరగదు' అని భారత ప్రధాని వ్యాఖ్యానించారు. ఏఐతో నడవనున్న భవిష్యత్తుకు అనుగుణంగా ప్రజలకు నైపుణ్యాలను నేర్పించడంపై ప్రపంచ దేశాలు శ్రద్ధపెట్టాల్సిన అవసరం ఉందన్నారు. అంతకుముందు ప్యారిస్ నగరంలోని విమానాశ్రయంలో భారత ప్రధాని మోదీకి ఫ్రాన్స్ సాయుధ దళాల శాఖ మంత్రి సెబాస్టియన్ లీకోర్ను స్వాగతం పలికారు. ప్రవాస భారతీయులు సైతం అక్కడికి చేరుకుని మోదీకి ఆప్యాయపూర్వక అభివాదాలు చేశారు.

## ఫైళ్ల వేగం పెంచాలి

- సమస్యలు పరిష్కరిస్తేనే మంచి ఫలితాలు
- 1/70 చట్టం తొలగించం
- సీఎంచంద్రబాబు కీలక సూచనలు




**టీ మీడియా, ఫిబ్రవరి 11 , అమరావతి :** ప్రజలు తమ వద్దకు వచ్చినప్పుడు వారి బాధలు, సమస్యల గురించి అధికారులు, సిబ్బంది ఓపిగ్గా వినాలని అప్పుడే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. సచివాలయంలో సీఎం అధ్యక్షతన మంత్రులు, కార్యదర్శుల సదస్సు జరిగింది. ఇందులో భాగంగా సమాచార పౌరసంబంధాల శాఖ సంచాలకులు హిమాంశు శుక్లా ప్రజెంటేషన్ ఇచ్చారు. దీనిపైన సీఎం స్పందిస్తూ ప్రభుత్వంలో కొంతమంది అధికారులు, సిబ్బంది ప్రజలతో ప్రవర్తించే తీరు వల్ల చెడ్డ పేరు వస్తోందని సీఎం అన్నారు. పించన్లు పంపిణీకి 2 రోజులు సమయం పెట్టుకున్నామని, అయితే పంపిణీలో కొంతమంది

మిగతా 3లో..

## బడి బస్సుల మరణమృదంగం..

- పిట్టల్లా నేలరాలుతున్న పసిబిడ్డలు

**టి మీడియా, ఫిబ్రవరి 11, హైదరాబాద్ బ్యూరో :** భద్రంగా బడికి చేర్చాల్సిన బస్సులే చిన్నారులను బలితీసుకుంటున్నాయి. పెద్ద అంబర్‌పేటలో ఎల్‌కేజీ చిన్నారి రిత్వికను బడి బస్సు పొట్టన పెట్టుకుంది. షేక్‌పేటలో లారీ ఢీకొని చిన్నారి అధర్వి చనిపోయింది. 2023లో ఆరుగురు చిన్నారులు బస్సు ప్రమాదాల్లో చనిపోయారు. 8మంది తీవ్రంగా గాయపడ్డారు. 2024లో ఐదుగురు చనిపోయారు. ఇలా బడిబాట మరణమృదంగం తీరని శోకాన్ని మిగులుస్తోంది. బడి బస్సులు యమపాశాల్లా ఎందుకు మారుతున్నాయి? ముందే ఏడాది మొత్తానికి ట్రాన్స్‌పోర్ట్ చార్జ్ లాగేస్తున్న స్కూల్ యాజమాన్యాలు.. భద్రతను గాలికి వదిలేస్తున్నాయా?..తగినన్ని జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయా? ఔననేది ఆర్టీఏ అధికారుల మాట. ఓవైపు బడి బస్సుల నిర్వహణలో నిర్లక్ష్యం..మరోవైపు నో ఎంట్రీ రూల్స్‌కు విరుద్దంగా లారీలు, ట్రక్కుల బీభత్సం.. మహానగర రోడ్లను రక్తసిక్తం చేస్తున్నాయి. మరి ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ వ్యవస్థ ఎలాంటిచర్యలు చేపడుతోంది. మరి ఫిట్‌నెస్ లేని బస్సుల మాటేంటి? నో ఎంట్రీ రూల్స్‌ను ఉల్లంఘిస్తున్న లారీలు, హెవీ వెహికల్స్‌కు కళ్లెం ఎప్పుడు? తాజాగా శామీర్‌పేటలో రెడీమిక్స్ వెహికల్ భీభత్సం సృష్టించింది. విద్యార్థులపై దూసుకెళ్లింది. ఈ ఘటనలో పలువురు స్టూడెంట్స్‌కు గాయాలయ్యాయి. ఈ స్పాట్‌లో నిత్యం యాక్సిడెంట్లు జరుగుతున్నా అధికారులు చర్యలు చేపట్టడంలేదని ఆందోళనకు దిగారు స్థానికులు. ఫిట్‌నెస్‌లేని బస్సులు నడపొద్దని జీవోనెం.35 అమల్లో ఉంది. అధికార లెక్కల ప్రకారం ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్‌లో స్కూళ్లు, కాలేజీ బస్సుల సంఖ్య 13వేల200 . వాటిలో ఫిట్‌నెస్ వున్నవి ఎన్ని? లేనివి ఎన్ని?. ఫిట్‌నెస్ వున్న బస్సుల్నే నడుపుతున్నారా? లేదంటే తూతూ తనిఖీలు..లంచాలతో అనుమతులా వ్యవహారం ఉందా?-డొక్కు బస్సులకు రంగులేసి జీవితాలతో చెలగాటం ఆడుతున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా శిక్షణలేని డ్రైవర్ల వల్ల ప్రమాదాలు జరుగుతన్నాయని ఆర్టీఏ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు క్లియర్ కట్‌గా చెప్పున్నారు. మరి అలాంటి స్కూల్, కాలేజీ యాజమాన్యాలపై చర్యలేవి? ఎప్పుడు? ఇకనైనా అధికారులు స్పందించి ప్రమాదాలు జరగకుండా కఠిన చర్యలు చేపట్టాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది.



## రూ.15.48 లక్షల కోట్ల మేర
# మూలధన వ్యయాలు

- లోక్‌సభలో కేంద్ర బడ్జెట్‌పై చర్చ
- ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమాధానాలు



**టీ మీడియా, ఫిబ్రవరి 11 ,ఢిల్లీ :** కేంద్ర ప్రభుత్వం తీసుకునే రుణాల్లో 99 శాతాన్ని వచ్చే (2025-26) ఆర్థిక సంవత్సరంలో మూలధన వ్యయాల కోసమే వెచ్చిస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. రాబోయే ఆర్థిక సంవత్సరంలో కేంద్ర సర్కారు రూ.15.48 లక్షల కోట్ల మేర మూలధన వ్యయాలు చేయనుందని వెల్లడించారు. ఇది దేశ జీడీపీలో 4.3 శాతానికి సమానమని ఆమె

మిగతా 3లో..

# పలు కార్యక్రమంలో పాల్గొన్న ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి



**టీ మీడియా, ఫిబ్రవరి 11, వనపర్తి బ్యూరో :** వనపర్తి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి మంగళవారం వనపర్తి నియోజకవర్గం లోని పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. జీజే శ్రీను మనవరాలను మొదటి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎం దేవన్న యాదవ్, నాగార్జున పాల్గొన్నారు. ఖిల్లా ఘణపురం మండలం గట్టు కాడిపల్లి వెంకటేశ్వర స్వామి ని దర్శించుకొనివెంకటేశ్వర స్వామికి ఆదిత్య రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి వనపర్తి నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని మొక్కుకోవడం జరిగింది. అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం మహమ్మద్ హుస్సేన్ పల్లి గ్రామానికి చెందిన ఖిల్లా గణపురం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పి యాదగిరి కూతురు పుట్టు చీర ఫంక్షన్ కు హాజరు కాలేక పోవడంతో వారి ఇంటికి వెళ్లి డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి చిన్నారికి బహుమతి ఇచ్చి అక్షింతలు వేసి దీవించడం జరిగింది. వనపర్తి మండలం పడమటి తాండ కు చెందిన రాష్ట్ర బంజారా యూత్ నాయకులు శివనాయక్ వివాహానికి రాలేకపోవడంతో మంగళవారం వారి ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఎం దేవన్న యాదవ్, కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు. వనపర్తి టౌన్ 23 వార్డు కు చెందిన రవి యాదవ్ ఆరోగ్యం గురించి తెలుసుకొని వారు త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి రావాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకట నారాయణ, ఎం దేవన్న యాదవ్, కొండా రామేశ్వర్ రెడ్డి, జిల్లెల ప్రవీణ్ కుమార్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, నాగార్జున తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు ఉచిత ఇసుక

- నమూనా నిర్మాణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే



**టీ మీడియా, ఫిబ్రవరి 11, వనపర్తి బ్యూరో :** తెలంగాణ రాష్ట్రంలో నిర్మించబోయే ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా ఇసుకను ఇస్తుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటి నమూనా నిర్మాణాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధన మెరకే కాకుండా వారి ఆర్థిక స్థితిగతులకు అనుగుణంగా మరింత పెద్దగా నిర్మించుకో వచ్చునని ఆయన సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టే లబ్ధిదారులకు బేస్మెట్ లెవెల్ లో ఫోటోలు అప్లోడ్ కాగానే ప్రభుత్వం లక్ష రూపాయలను మంజూరు చేస్తుందన్నారు. గ్రామాలలో నిరుపేదలైన ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు అవుతుందని ఎవరు అధైర్య పడకూడదని ఆయన భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తాసిల్దార్ ఎంపీడీవో తదితరులు అధికారులు పాల్గొన్నారు.

# అనారోగ్య బాధ్యతలను పరామర్శించిన ఆదిత్య రెడ్డి



**టీ మీడియా, ఫిబ్రవరి 11, వనపర్తి బ్యూరో :** వనపర్తి నియోజకవర్గం లో మంగళవారం ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి పలువురిని పరామర్శించారు. వనపర్తి టౌన్ 23 వార్డు కు చెందిన రవి యాదవ్ ఆరోగ్యం గురించి తెలుసుకొని వారు త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి రావాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకట నారాయణ ఎం దేవన్న యాదవ్, కొండా రామేశ్వర్ రెడ్డి, జిల్లెల ప్రవీణ్ కుమార్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, నాగార్జున తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. 18 వ వార్డుకు చెందిన పాషా నాన్న అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని అక్కడికి చేరుకొని వారి ఆరోగ్యం గురించి తెలుసుకొని మీరు త్వరగా కోలుకోవాలని కోరడం జరిగింది. అబ్దుల్లా సమాద్, బాబా, నాగార్జున, ఇర్ఫాన్ , వెంకటేష్, అఫ్రోజ్, అనిల్ పాల్గొన్నారు. ఖిల్లా గణపురం మండలం సోలిపుర్ గ్రామానికి చెందిన మండల రైతు కమిటీ అధ్యక్షుడు బాల్ రెడ్డి ఇంటికి చేరుకొని వారి ఆరోగ్యం గురించి తెలుసుకొని వారు త్వరగా కోలుకోవాలని కోరడం జరిగింది.

# బిజెపికి పటిష్ట పునాదులు వేసిన పండిత్ దీన్ దయాల్

- బిజెపి పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్



**టీ మీడియా, ఫిబ్రవరి 11, వనపర్తి బ్యూరో :** బిజెపి పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఏకాత్మ మనవతా వాదాన్ని ప్రవచించి అంత్యోదయ విధానాన్ని రూపొందించి ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా అవతరించిన బిజెపికి పటిష్ట పునాదులు వేసిన పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ పుణ్యతిథి సందర్భంగా వారి స్మృతికి ఘన నివాళులు అర్పిస్తున్న వనపర్తి బిజెపి జిల్లా అధ్యక్షులు దుప్పల్లి నారాయణ , ఓబీసీ మోర్చారాష్ట్ర అధికార ప్రతినిధి బి శ్రీశైలం , జిల్లా ఉపాధ్యక్షులు బండారు కుమారస్వామి , ఏ సీతారాములు , విష్ణువర్ధన్ రెడ్డి, కోశాధికారి భాశెట్టి శ్రీను వాసులు , ఆగు పోగు కుమార్ , పట్టణ ప్రధాన కార్యదర్శి దంతోజు నవీన్ , ఓబిసి మోర్చా పట్టణ అధ్యక్షుడు రవి, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షుడు చాణక్య, రాయన్న వెంకటేష్, నరేశ్ స్వామి, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# గృహ నిర్మాణాలకు తక్కువ ధరకే ఇసుక

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**టీ మీడియా, ఫిబ్రవరి 11, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లాలో గృహ నిర్మాణాలు చేపడుతున్న ప్రజలకు మన ఇసుక వాహనం ద్వారా తక్కువ ధరకే ఇసుక ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. ప్రజలు ఎవరు అధిక ధరతో అక్రమ ఇసుక కొనవద్దని, అక్రమ వ్యాపారులను ప్రోత్సహించవద్దని సూచించారు. సైట్ ద్వారా తన ఫోన్ నెంబర్ తో లాగిన్ అయి అవసరమైన మేరకు మన ఇసుక వాహనం ద్వారా బుక్ చేసుకోవచ్చున్నారు. ఇసుక రీచ్ సమీప దూరాన్ని బట్టి రూ. 1750 నుంచి గరిష్టంగా 3750/- వరకు ఇసుక ఇంటివద్దకే డంప్ చేయడం జరుగుతుందన్నారు. మన ఇసుక వాహనం ద్వారా ఇసుక బుక్ చేసుకోవడం చాలా సులువని, జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే కలెక్టరేట్ హెల్ప్ లైన్ 08545 - 233525 సెంటర్ కు ఫోన్ చేయాలని ఎట్టి పరిస్థితుల్లో అక్రమ ఇసుక వ్యాపారస్తులను ప్రోత్సహించవద్దని కోరారు. జిల్లా ప్రజల అవసరార్థం 12 రీచ్ ల ద్వారా ఇసుకును మన ఇసుక వాహనం యాప్ ద్వారా సరఫరా చేస్తున్నామని అలాంటప్పుడు ఎక్కువ ధరకు అక్రమ ఇసుక ఎందుకు కొనుగోలు చేయాలని సూచించారు.



# అక్రమ కట్టడాలకూల్చివేత

## పాల్గొన్న రెవెన్యూ, మున్సిపల్అధికారులు

**టీ మీడియా, ఫిబ్రవరి 11, కాప్రా :** పేదల ఇళ్ళపై... కాంగ్రెస్ప్రభుత్వం పగబట్టిందంటూ జవహర్ నగర్ ప్రజలుశాపనార్థాలు పెట్టారు. అట్టలు పెట్టుకుని. కవర్లు చుట్టుకునిగుడిసెలో బ్రతుకుతున్నాం... ఆడబిడ్డలతో క్రిమికిటాలలోకాలం వెళ్ళదీస్తుంటే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాలాంటి పేదలనే టార్గెట్ చేస్తుంది. సారూ... మాకు సమయంఇవ్వండి... ఖాళీ చేస్తామంటూ అధికారులను వేడుకున్నతమకు పట్టనట్టు కర్కశంగా ప్రవర్తించారు. గుడిసెలోన వస్తువులనుసిబ్బందితో బయటకు తీసి రోడ్డున పడేసిదిక్కులేని వారిని ప్రభుత్వం చేసిందంటూ దుమ్మెత్తి పోశారు. జవహర్ నగర్ కార్పొరేషన్లోని పలు అక్రమ కట్టడాలనుమంగళవారం రెవెన్యూ, మున్సిపల్ సిబ్బందితో పోలిస్ప్రొటక్షన్ సాయంతో కూల్చివేతలు చేపట్టారు. జవహర్ నగర్కార్పొరేషన్లోని దేవేందర్ నగర్లో గుడిసెలు వేసుకుని ఏళ్ళనుంచి జీవనం సాగిస్తున్న గుడిసెలపై బుల్డోజర్తో పోలీసులబందోబస్తుతో గుడిసెలను నెలమట్టం చేశారు. గుడిసెలోనివసించే పేదలు బిక్కుబిక్కు మంటూ ఏడుస్తున్నఅధికారులు పట్టించుకోకుండా ఇంట్లోని వస్తువులు..రోడ్డుపాలు చేశారు. మేమేం పాపం చేశాం... ఐదుసారుకూలగొట్టా రు ఒకే ఇంటిని ఐదు సార్లు కూలగొట్టడం చర్చణీయంశంగామారింది. మేమేం పాపం చేశాం మా ఇంటిని ఐదు సారుకులగొట్టడం ఏంటని పేదలు కన్నెర్ర చేశారు. రెవెన్యూ యంత్రంగా మా ఇంటిపైపగబెట్టుంకుంది... జవహర్ నగర్ నివసించేది పేదలేనని...ఇంటికి కరెంట్ మీటర్,ట్యాక్సీ ఉన్నా అధికారులు పట్టించుకోకపోవడం దుర్మార్గమని పశ్నించారు. పెద్దాళ్ళ ఇళ్ళనుముట్టుకోలేదంటూ.. ఇదెక్కడి న్యాయం అంటూడిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ సీఐ సైదయ్య,డిప్యూటీ తహశీల్దార్ సత్యనారాయణరావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు వీరేంద్రసాయి. రమేష్, టీపీవో శ్రవంతి.రెవెన్యూ సిబ్బంది రవి, సాయి, కాశీరాం, మున్సిపల్సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



టీ మీడియా, ఫిబ్రవరి 11, వనపర్తి బ్యూరో : విద్యార్థులకు కంటిచూపు సరిగా ఉన్నప్పుడే చదువుపై చక్కగా దృష్టి కేంద్రీకరించగలరని, అందుకోసమే జిల్లాలోని విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షల కార్యక్రమం చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని జడ్పీ ప్రభుత్వ బాలుర పాఠశాలలో విద్యార్థులకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించి, కంటి చూపు సమస్యలు ఉన్నవారికి ఉచితంగా కళ్లద్దాలను పంపిణీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై దృష్టి సాధించాలంటే, కంటి చూపు ఎంతో కీలకమని అన్నారు. కంటిచూపు సరిగా లేకపోతే చదువుపై దృష్టి కేంద్రీకరించక, పరీక్షల్లో రాణించలేక పోవడం జరుగుతుందన్నారు. అందుకే జిల్లాలోని 300 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 30 వేలకు పైగా మంది విద్యార్థులకు జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. అందులో దాదాపు 2వేల మంది విద్యార్థులకు కంటి సమస్యలు ఉన్నట్లు గుర్తించిన్నట్లు చెప్పారు. అలా సమస్యలు గుర్తించిన వారిలో 946 మంది విద్యార్థులకు ఉచితంగా కళ్లద్దాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని చదువుపై దృష్టి సాధించి మంచి మార్కులు సాధించాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ విద్యార్థులు కంటిచూపు సరిగా ఉన్నప్పుడే బాగా చదవగలరని భావించిన కలెక్టర్ తన నిధుల నుంచి ప్రత్యేకంగా విద్యార్థుల కోసం ఉచితంగా కళ్లద్దాల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని చెప్పారు. కాబట్టి విద్యార్థులు చక్కగా చదువుకొని పరీక్షల్లో బాగా రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, వైద్య సిబ్బంది, బాలుర పాఠశాల ప్రిన్సిపల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చెరువుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## -ఎమ్మెల్యే కెపి.వివేకానంద



**టీ మీడియా, ఫిబ్రవరి11,మేడ్చల్ :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని తుర్క చెరువు, శ్రీరామ్ కుంట చెరువులను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాజీ కార్పొరేటర్లు, అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ చెరువుల పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత అని, చెరువుల పరిరక్షణతో సమీప కాలనీవాసులకు ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు పర్యావరణ పరిరక్షణ చెందుతుందన్నారు. గత పదేళ్ల కాలంలో మిషన్ కాకతీయ పథకం కింద నియోజకవర్గ పరిధిలోని అనేక చెరువులను అభివృద్ధి పరచామని, రానున్న రోజుల్లో కూడా నియోజకవర్గ పరిధిలోని అన్ని చెరువులను అభివృద్ధి పరుస్తామని అన్నారు. అంతకముందు స్థానికంగా గల హనుమాన్ దేవాలయంలో ఆంజనేయ స్వామివారికి, కనకాల మేడలమ్మ దేవాలయంలో అమ్మవారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ సాబీర్ అలీ, మేనేజర్ జయరాజ్, పవన్, ఏఈ ప్రవీణ్, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు జ్యోతి నర్సింహా రెడ్డి, బొర్రాదేవి చందు ముదిరాజ్, పెద్ది రెడ్డి సుజాత, బాలాజీ నాయక్, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సలీం, చంద్రగిరి జ్యోతి సతీష్, ఉపాధ్యక్షులు అజయ్ చౌదరి, 29వ డివిజన్ అధ్యక్షులు నర్సింహ రాజు, నాయకులు సాంబశివరెడ్డి, సీనియర్ నాయకులు ఎస్.కే.ఖాన్, స్వామి, దశరథ్, జస్వంత్, ముత్యాలు, బిక్షపతి, మేకల మధుసూదన్, సంద్ర వెంకటేష్, ప్రదీప్,అజయ్ చౌదరి, దూసకాంతి వెంకటేష్, విష్ణు, ఎన్ఎంసి మహిళా అధ్యక్షురాలు అర్పిత ప్రకాష్, మహిళా నాయకులు కృష్ణ మంజరి, లత, బాచుపల్లి డివిజన్ వైశ్య ఫెడరేషన్ అధ్యక్షులు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్



**టీ మీడియా,ఫిబ్రవరి 11, గోదావరిఖని :** విక్టరీ షోటోకాన్ కరాటే రామగుండం వారి ఆధ్వర్యంలో తేది 9,10 తెదిలో లక్ష్మి నరసింహ గార్డెన్ లో నిర్వహించిన బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ విజయవంతంగా ముగిశాయి. మాస్టర్ ఓడ్డేపల్లి సురేష్ ఆధ్వర్యం లో రామగుండం నియోజక వర్గం వివిధ ప్రాంతాల నుండి సుమారు 250 మంది విద్యార్థులు నూతన బెల్ట్ సర్టిఫికెట్ లను పొందారు. మొదటి రోజు నిర్వహించిన పరీక్ష గ్రేడింగ్లో అర్హత సాధించిన విద్యార్థులకు రెండవ రోజు గౌరవ అతిథుల రామగుండం ఏసీపీ.మడత రమేష్,వస్కాయ్ గ్రాండ్ మాస్టర్ ఆర్.మల్లికార్జున్ గౌడ్,వస్కాయ్ చైర్మన్ సదా శివుడు,ట్రాఫిక్ సిఐ. రాజేశ్వర్,స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐ.రామకృష్ణ, ఎన్టీపీసీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆసిఫ్ పాషా చేతుల మీదుగా బెల్ట్ లు సర్టిఫికెట్ లు అందజేశారు కార్యక్రమం చివర్లో విద్యార్థులు ప్రదర్శించిన సెల్ఫ్ డిఫెన్స్ అటాక్స్,నాన్ చాక్, తల్వార్,టైల్స్ బ్రేకింగ్స్,కర్రసాము,లెగ్ బ్యాలెన్స్,కాటాస్ చూపరులను ప్రత్యేకంగా ఆకర్షించాయి. ఈ కార్యక్రమం లో మాస్టర్ లు బోయపోతూ రాము,ఓడ్డేపల్లి నవీన, ఓర్సు లక్ష్మణ్,బ్లాక్ బెల్ట్ కోహిళల మహేష్,రొడ్డ అక్షిత్,ముదంగుల గణేష్, సుద్దమల్ల నిఖిల్,స్పోర్ట్స్ పెగడపల్లి అశోక్,అధిక సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి



**టీ మీడియా, ఫిబ్రవరి 11, మేడ్చల్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సూరారం గ్రామంలో జరిగిన శ్రీ శ్రీ శ్రీ కట్ట మైసమ్మ తల్లి జాతర సందర్భంగాచామకూర మల్లారెడ్డి మాజీ మంత్రివర్యులు మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు కుటుంబ సభ్యులతో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి కృపతో ప్రజలు సుభిక్షంగా, ఆరోగ్యంగా ఉండాలని ఎమ్మెల్యేఆకాంక్షించారు. అనంతరం భక్తులతో మాట్లాడి, వారి అభిప్రాయాలనుతెలుసుకున్నారు. జాతరను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంఆలయ కమిటీ సభ్యులు భక్తులు, గ్రామ పెద్దలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# పాపం బాబుకేంత కష్టం..!

## ఆపన్న హస్తం అందించిన శ్రీసీతారామ సేవా సమితి



**టీ మీడియా,ఫిబ్రవరి 11,గోదావరిఖని :** గోదావరిఖని బస్ స్టాండ్ కాలనీకి చెందిన దోనుగు రవీంద్ర,సృజన నిరుపేద దంపతుల కుమారుడు హర్ష వర్ధన్ అనే తొమ్మిదేళ్ళ బాబు,కిడ్నీ ఎదుగుదల సరిగా లేక అనారోగ్య సమస్యలతో నరకయాతన అనుభవిస్తున్నాడు. ఇప్పటికే బాబు వైద్యం కోసం అప్పులు చేసి రూ. 6లక్షల వరకు ఖర్చు చేశారు. నెల నెలా మందుల ఖర్చులకు రూ. 6వేలు సమకూర్చడానికి చేతిలో చిల్లిగవ్వ కూడా లేకపోవడంతో మానసిక ఆందోళన చెందుతున్నారు. తల్లి సృజన కొడుకుకు తన కిడ్నీ దానం చేయడానికి నిర్ణయించుకుంది. కానీ కిడ్ని ట్రాన్స్ప్లంటేషన్ ఆపరేషన్ కోసం రూ.లక్షల్లో ఖర్చు కానుండడంతో దిక్కుతోచని స్థితిలో విలపిస్తున్నారు. బాబు పరిస్థితి తెలిసి ఎన్టీపీసీలోని శ్రీసీతారామ సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ చలించి పోయారు. వెంటనే సోషల్ మీడియా ద్వారా బాబును దాతలు ఆదుకోవాలని కోరారు. దీంతో స్పందన దాతలు ఆర్థిక సహాయం చేయడానికి ముందుకు వచ్చారు. మంగళవారం శ్రీ సీతారామ సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ ఆధ్వర్యంలో సభ్యురాళ్ళు కంది సుజాత, బిల్లా శ్రీదేవి,కొండు రమ, జనగామ రాజేశ్వరి ద్వారా బాధిత బాబుకు రూ,5వెలు ఆర్థిక సహాయాన్ని అందించి ధైర్యం కల్పించారు. బాబును ఆదుకోవడానికి ప్రజాప్రతినిధులు,ప్రభుత్వ ఉన్నతాధికారులు,మనతావాదులు స్పందించి ముందుకు రావాలని గోలివాడ చంద్రకళ కోరారు.

# మంత్రిని కలిసిన కాంగ్రెస్ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి




**టీ మీడియా, ఫిబ్రవరి11, మేడ్చల్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని మల్లంపేట ఔటర్ రింగ్ రోడ్డు ఎగ్జిట్ నుండి బాచుపల్లి వరకు వెళ్లే రోడ్డు ను హెచ్ఎండిఏ వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ సమన్వయం లోపంతో నిధులు లేక రోడ్డు ను పూర్తిచేయందున స్థానిక ప్రజలు ఇబ్బందులను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా మంగళవారం రోడ్డు భవనాల సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. రోడ్డు సమస్య ఉందని మంత్రికి విన్నవించగా వెంటనే సానుకూలంగా స్పందించిన మంత్రి వెంకట్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి అతి త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

# దేవుడి పేరు చెప్పి దందాలబ్యాచ్

## -వీరరాఘవ రెడ్డి రిమాండ్ రిపోర్ట్లో కీలక అంశాలు

### -రామరాజ్యం కు అర్థిక సహకారం




**టి మీడియా, ఫిబ్రవరి 11, హైదరాబాద్ బ్యూరో :** మ్యూజిక్ టీచర్గా కెరీర్ మొదలుపెట్టిన వీరరాఘవ రెడ్డి ఒక పద్ధతి ప్రకారం తన ప్లాన్ అమలు చేసేందుకు ప్రైవేట్ ఆర్మీని రెడీ చేసుకున్నాడు.. కోసలేంద్ర ట్రస్ట్ పేరుతో రామరాజ్యం ఆర్మీ ఏర్పాటు చేసి మొదటి స్లాట్లో 5 వేల మందిని రిక్రూట్ చేసుకోవాలని టార్గెట్గా పెట్టుకున్నాడు. 20 నుంచి 50 ఏళ్ల లోపు వయస్సు ఉన్నవాళ్లను రిక్రూట్ చేసుకుంటున్నాడు. కనీసం 5 కిలోమీటర్లు నడిచే శక్తి ఉండి తాను చెప్పించి చెప్పినట్టు చెస్తే చాలు.. అలాంటి వాళ్లకు జీతాలిచ్చి తన వెంట తిప్పుకుంటున్నాడు. రామరాజ్యంలో చేరిన వారికి ప్రతి నెల 20 వేల జీతంతో పాటు వసతి కల్పిస్తామని హామీ ఇస్తున్నాడు ఈ వీర రాఘవరెడ్డి. 350 రూపాయల రుసుముతో గత ఏడాది సెప్టెంబర్ 1నుంచి డిసెంబర్ 31వరకు కొన్ని రిజిస్ట్రేషన్లు కూడా చేశారు.. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఇప్పటి వరకు రామరాజ్యం ఆర్మీకి 1 లక్ష 20వేల 599 రూపాయలు విరాళంగా వచ్చాయి. ఐతే.. అంతకు కొన్ని రెట్లు మొత్తం దందాలతో లాక్కున్నట్టుగా అనుమానిస్తున్నారు. అందుకు పూర్తి ఆధారాలు సేకరించే పనిలో ఉన్నారు పోలీసులు. %జ్ఞాజ% సెక్షన్ 340ని న్యాయ వ్యవస్థలోని కొందరు నిర్లక్ష్యం చేశారని.. దీని ద్వారా ఆలయాలకు చెందిన లక్షల ఎకరాల భూములు కబ్జాకు గురవుతున్నాయని రామరాజ్యం ఆర్మీ ఏర్పాటు చేసిన వీర రాఘవరెడ్డి వాదనగా ఉంది. తానేదో హిందూధర్మం ఉద్ధరణకు పనిచేస్తున్నట్టు బిల్డప్ ఇస్తూ.. కొన్ని ఆలయాలకు వెళ్లి అక్కడి అర్చకుల్ని బెదిరించడం వాళ్ల నుంచి డబ్బులు లాక్కునే ప్లాన్లు వేయడం రాఘవరెడ్డికి పరిపాటిగా మారింది.- చిలుకూరు ఆలయ ప్రధానార్చకులు రంగరాజన్పై దాడితో ఒక్కసారిగా వీర రాఘవరెడ్డి వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఆయన ఇచ్చిన ఫిర్యాదుతో దాడి చేసిన బ్యాచ్ను గుర్తించి ఒక్కొకరినీ అరెస్టు చేస్తున్నారు. చిలుకూరు ప్రధాన అర్చకులు రంగరాజన్పై దాడి కేసులో ప్రధాన నిందితుడు వీర రాఘవరెడ్డితో పాటు మరో ఐదుగురిని అదుపులోకి తీసుకుని రిమాండ్కి తరలించారు. వీర రాఘవరెడ్డిని 5 రోజులు కస్టడీ కోరుతూ ఉప్పరపల్లి కోర్టులో మొయినాబాద్ పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. దాడి చేసిన మొత్తం 25 మందిని గుర్తించారు.. వాళ్ల కోసం ఏపీలో తెలంగాణ పోలీసులు గాలిస్తున్నారు. రంగరాజన్పై దాడి కేసులో వీర రాఘవరెడ్డి ఉన్నాడు.. ఇతను మ్యూజిక్ టీచర్.. %ూ%2 సాయన్న.. ఇతను ఓ మెడికల్ షాప్ ఓనర్. %ూ%3గా ఉన్న భూక్య గోపాలరావు డైలీ లేబర్గా చెప్తున్నారు.. ఈ కేసులో %ూ%4గా భూక్య శ్రీను ఉన్నాడు. అతను టైలర్.. మిగిలిన వారి వివరాలు తెలియాల్సి ఉంది.

# కొడుకుపై,భార్యపై హత్యాయత్నం చేసిన వ్యక్తి అరెస్ట్

**టీ మీడియా,ఫిబ్రవరి 11,గోదావరిఖని :** గోదావరిఖని పట్టణం లోని గంగానగర్ నివాసి అయిన మడిపల్లి ఉదయ్ సన్నాఫ్ కొమురయ్య 30 సంవత్సరాలు సింగరేణి ఉద్యోగి,2022 సంవత్సరంలో అనూష అనే అమ్మాయిని ప్రేమ వివాహం చేసుకోవడం జరిగింది. వీరిద్దరూ 8 నెలల పాటు వీరి ఫ్యామిలీ జీవితాన్ని కొనసాగించిన తర్వాత మనసు పడదలొచ్చి అనూష వాళ్ళ తల్లిగారిలైన జీఎం కాలనీకి వెళ్ళినది వీరికి ఒక బాబు 18 నెలలు. వేధింపులు భరించలేక అనూష గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు 498 కేసు పెట్టడంతో ఉదయ్ కుమార్ ను కోర్టుకు పంపడం జరిగింది. ఈ భార్యాభర్తల మధ్య కేసు నడుస్తున్న క్రమంలో ఉదయ్ తన బైక్ తీసుకొని జిఎం కాలనీలోని తన భార్య తల్లిగారిల్లు ఇంటికి వెళ్లి తన భార్య పైన 18 నెలల తన కొడుకు పైన బైకుతో గుద్ది హత్యాయత్నం ప్రయత్నం చేసినాడు చుట్టుపక్కల వాళ్ళు అడ్డుకోవడంతో తప్పించుకొని పారిపోయినాడు. అనూష ఇచ్చిన దరఖాస్తు మేరకు ఉదయ పై హత్యాయత్నం కేసు నమోదు చేసి విచారించి కు అరెస్టు చేయడం జరిగింది. అతడి దగ్గర నుంచి ఒక కారు బైకును సీజ్ చేయడం జరిగింది.




# మందలించిన భర్త
# ప్లాన్ ప్రకారం హత్య చేయించిన భార్య

**టీ మీడియా, ఫిబ్రవరి 11 , ధర్మవరం:**తన వివాహేతర సంబంధానికి అడ్డు వస్తున్నాడని ఏకంగా భర్తనే హత్య చేయించింది ఒక మహిళ. అనంతపురం జిల్లాలో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అనంతపురం నగర శివారులోని కియా కార్ల షోరూమ్ వద్ద ఈ నెల ఒకటవ తేదీన ధర్మవరం మండలం మల్కాపురం గ్రామానికి చెందిన కాశీని గుర్తు తెలియని వ్యక్తులు దారుణంగా హత్య చేశారు. దీనిపై కాశీ భార్య సౌభాగ్య పోలీసులకు ఫిర్యాదు చేసింది.వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు అసలు నిందితులను పట్టుకున్నారు. వాస్తవాలు తెలిసి పోలీసులు సైతం విస్తుపోయారు. టమాటా మండీలో కూలీలతో పని చేయించే మేస్త్రిగా కాశీ ఉండేవాడు. అయితే ఇటీవల పొలం అమ్మి బెంగళూరులో వ్యాపారం చేయడానికి వెళ్లాడు. ఈ క్రమంలో అతని భార్య సౌభాగ్య టమాటా మండీలో కూలీలతో పని చేయించే బాధ్యత తీసుకుంది. ఈ క్రమంలో నవాజ్ అనే ఒక కూలీతో వివాహేతర సంబంధం ఏర్పడింది. ఈ విషయం మార్కెట్ అంతా తెలిసిపోయింది.వెంటనే భర్త వీరిద్దరిని మందలించి చంపేస్తానని వార్నింగ్ ఇచ్చాడు. తమకు ఎప్పటికైనా కాశీ నుంచి ప్రమాదం ఉందని భావించి, నవాజ్?తో కలిసి తన భర్తను హత్య చేయించాలని సౌభాగ్య నిర్ణయించుకుంది. ఈ క్రమంలో కాశీని మద్యం తాగేందుకని తీసుకెళ్లి బాటిల్?తో కొట్టి, బండరాయితో మోది హత్య చేశారు. ఈ హత్యకు మరో వ్యక్తి కూడా సహకరించాడు. పోలీసులు ముగ్గుర్నీ అరెస్టు చేసి హత్యకు ఉపయోగించిన వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.



## కోళ్లకు బర్డ్ ఫ్లూ - చికెన్ పై ఆంక్షలు

**టీ మీడియా, ఫిబ్రవరి 11 ,హైదరాబాద్:** కోళ్లకు సోకుతున్న బర్డ్ ఫ్లూ వైరస్ తో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. అందరు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ లోని ఉభయ గోదావరి జిల్లాలతో పాటు ఇతర జిల్లాల్లో భారీ సంఖ్యలో కోళ్ల మరణాలకు ఏవియన్ ఇన్ ఫ్లూయెంజా (హెచ్5ఎన్1-బర్డ్ ఫ్లూ) వైరస్ కారణమని నిర్ధారించారు. ఈ వ్యాధి కోళ్లలో వేగంగా వ్యాపిస్తూ తెలంగాణకు కూడా విస్తరించనుందన్న సమాచారం నేపథ్యంలో కొన్ని రోజులు కోళ్ల పెంపకం.. మాంసం వినియోగం పట్ల జాగ్రత్తలు పాటించాలని తెలంగాణ ప్రభుత్వం ప్రజలను హెచ్చరించింది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు ఇచ్చిన సూచనలను పరిగణలోకి తీసుకుని ముందస్తు జాగ్రత్తగా ఈ హెచ్చరికలు జారీ చేస్తున్నట్లుగా తెలంగాణ పశుసంవర్ధక, మత్స్యశాఖ విభాగం తెలిపింది. అలాగే చికెన్ వంటకాలకు కొన్ని రోజులు తెలంగాణ ప్రజలు దూరంగా ఉండాలని కోరింది..కోళ్లు, ఇతర జంతువులలో సంభవించే అనుమానస్పద, వైరస్ మరణాల వివరాల పట్ల కలెక్టర్లు, వివిధ ప్రభుత్వ శాఖలు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించింది. కోళ్ల పెంపకందారులు, పౌల్ట్రీ పరిశ్రమ ప్రతినిధులతో సమావేశమై బర్డ్ ఫ్లూ వ్యాప్తి, తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అధికారులు అవగాహన కల్పించాలని పేర్కొంది. జిల్లాలోని కోళ్ల ఫారాల్లో కోళ్లు చనిపోతే వెంటనే సంబంధిత వెటర్నీ దవాఖానలో సమాచారం ఇవ్వాలన్నారు

## బీజేపీతో కేసీఆర్ లోపాయికారి ఒప్పందం

**- పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్**



**టీ మీడియా, ఫిబ్రవరి 11 ,కరీంనగర్:**పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీతో కేసీఆర్ లోపాయికారి ఒప్పందం కుదుర్చుకున్నారని పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. అందుకే ఈ ఎన్నికల్లో అభ్యర్థిని నిలబెట్టకుండా కాంగ్రెస్ ఓటమికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అన్ని కోణాల్లో నుంచి పరిశీలించి నరేందర్ రెడ్డిని అభ్యర్థిగా ఎంపిక చేశామని, ఆయన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వుట్కూరి నరేందర్‌రెడ్డి సోమవారం కరీంనగర్‌లో భారీ ర్యాలీతో వచ్చి నామినేషన్ వేశారు. ఆయన వెంట పీసీసీ అధ్యక్షులు సహా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్‌లు ఆదిశ్రీనివాస్, లక్ష్మణ్‌కుమార్ సహా ఆ పార్టీ ఎమ్మెల్యేలు వెంట వచ్చారు. ఈ సందర్భంగా మహేష్‌గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ ఏడాదికి 5వేల ఉద్యోగాలిస్తే%ొ% సీఎం రేవంత్ రెడ్డి నెలకు 5వేల ఉద్యోగాలు ఇస్తున్నారని చెప్పారు. కేంద్రమంత్రిగా ఉన్న బండి సంజరు రూపాయి కూడా తీసుకురాలేదని ఆరోపిం చారు. బడ్జెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై నలుగురు ఎంపీలు సమాధానం చెప్పాలన్నారు.

## పిల్లలకు పోషకాహారం అందించాలి

**ద్యారపోగు వెంకటేష్**



**టీ మీడియా, ఫిబ్రవరి 11, వనపర్తి బ్యూరో :** వనపర్తి పట్టణం 21వ వార్డులో అంగన్ వాడీ పూర్వ ప్రాథమిక పాఠశాలలో భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేసిన 21 వ వార్డు నాయకులు టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, వార్డు మహిళా అధ్యక్షురాలు గంధం చిట్టెమ్మ, లక్ష్మయ్య , గంధం అన్నపూర్ణ, శోభ .అంగన్ వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు ప్రతిరోజు ఒక్క గర్భిణీ స్త్రీ కి అన్నం 150 గ్రాములు, పప్పు 30, గ్రాములు, నూనె 16 గ్రాములు, పాలు 200 మీ.లీ., ఒక గుడ్డు ప్రతిరోజు గర్భిణీ స్త్రీలు బాలింతలు కు అందజేయడం జరుగుతుంది.3 నుండి 6 సంవత్సరాల విద్యార్థులకు ఒక విద్యార్థికి 75 గ్రాములు అన్నం,15 గ్రాముల పప్పు, ఐదు గ్రాముల ఆయిల్, 20 గ్రాముల మురుకులు, విద్యార్థులకు 7 నెలల నుండి మూడు సంవత్సరాల లోపు ఉన్న చిన్నారులకు నెల రోజులకు టీ హెచ్ ఆర్ కింద 16 గుడ్లు బాలామృతం 2.500 ప్యాకెట్ అందజేయడం జరుగుతుంది. బరువు తక్కువ ఉన్న చిన్నారులకు బాలామృతం , ఒక గుడ్డు, 100 మీ.లీ.పాలు 5 గ్రాముల ఆయిల్ అందిస్తున్నామని అంగన్ వాడీ టీచర్ ద్యారపోగు లక్ష్మీ అంగన్వాడి ఆయా గొర్ల శాంతమ్మ తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని వెంకటేష్ తెలిపారు.

## ఫైళ్ల వేగం పెంచాలి

లబ్ధిదారులతో దురుసుగా ప్రవర్తించడం, దబాయించడం లాంటి ఫిర్యాదులు తమ దృష్టికి వస్తున్నాయని తెలిపారు. ఇలాంటి వాటివల్ల మంచి చేస్తున్నా ప్రజల్లో చెడ్డపేరు వచ్చే అవకాశముందని అన్నారు. ముందు ప్రవర్తనలో మార్పు రావాలని సూచించారు. మనమందరం ప్రజలకు జావాబుదారీ అనేది గుర్తుంచుకోవాలని సీఎం తెలిపారు. ప్రజలకు సేవ చేయడానికి ఉన్నామనే భావన అందరిలో ఉండాలని అన్నారు. అలా కాకుండా ఇక్కడ నాదే పెత్తనం అనే ధోరణితో ఉంటే సమస్యల పరిష్కరించే తీరే భిన్నంగా ఉంటుందన్నారు.

### 1/70 చట్టం తొలగించం

**అధికారుల పనితీరుపై అంచనా:** ప్రజలు తెచ్చే సమస్యల్లో కొన్ని పరిష్కరించేవి ఉంటాయి, కొన్ని పరిష్కరించలేనివి కూడా ఉంటాయి. అయితే వాటిన్నిటికంటే ముందు ముందు ప్రజలు మన వద్దకు వచ్చినప్పుడు వారి బాధలు, వారి సమస్యలను ఓపిగ్గా వినడం ప్రధానమని తెలిపారు. అధికారుల పనితీరు అంచనా వేయడంలో వారి ప్రవర్తన కూడా చాలా కీలకంగా ఉంటుందని, దీన్ని గుర్తుంచుకుని అందరూ పని చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం చేస్తున్న పనుల పట్ల ప్రజల్లో ఉన్న సంతృప్తిని మదింపు వేయడానికి ఒక వినూత్న పద్ధతిని అమలు చేస్తున్నట్లు వివరించారు. రాబోయే రోజుల్లో బిగ్ డేటా వచ్చాక ఏ అధికారి ఏ విధంగా పని చేస్తున్నారని, లోపాలు ఎక్కడున్నాయనేది ఒక అంచనా వస్తుందన్నారు.ఫైళ్లు క్లియరెన్సులో వేగం పెరగాలి: ఈ-ఆఫీసులో ఫైళ్ల క్లియరెన్సు ప్రక్రియ కూడా వేగవంతం చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ-ఆఫీసులో ఫైళ్లు క్లియరెన్సులో వేగం పెరగాలని సీఎం అన్నారు. ఫైళ్లు ఎక్కడ క్లియర్ కాకుండా ఆగిపోతున్నాయనే దానిపైన కార్యదర్శులు, శాఖల విభాగాధిపతులు సమీక్ష చేసుకుని, ఆలస్యానికి గల కారణాలు తెలుసుకుని వాటిని తొలగించి ఫైళ్లు త్వరితగతిన పరిష్కారం చేయాలని సూచించారు. కొన్ని శాఖల్లో కొంతమంది అధికారులు తమ వద్ద ఫైళ్లను 6 నెలలు, సంవత్సరం వరకు ఉంచుకుంటున్నారని ఇది సరైన పద్ధతి కాదన్నారు.

## హైదరాబాద్, విజయవాడ హైవేపై ఆంక్షలు

**-ఈనెల 16 నుంచి 19 వరకు పెద్దగట్టు జాతర**



**టీ మీడియా, ఫిబ్రవరి 11, సూర్యాపేట :** సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలంలో దురాజ్‌పల్లి పెద్దగట్టు జాతర ఈ నెల 16 నుంచి 19 వరకు జరగనున్న నేపథ్యంలో 65వ జాతీయ రహదారిపై వాహనాల దారి మళ్లింపు చోటు చేసుకోనుంది. దీనికోసం ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఫిబ్రవరి 16వ తేదీ తెల్లవారుజాము నుంచి దారి మళ్లింపు సహా పలు ఆంక్షలు ఉంటాయని, జాతర కారణంగా వాహనదారులు సహకరించాలని ఆయన కోరారు.

**ముఖ్యమైన మళ్లింపులు ఇవే**

హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్లే వాహనాలను నార్కట్‌పల్లి వద్ద మళ్లించి నల్గొండ, మిర్యాలగూడ, హుజూర్‌నగర్, కోదాడ మీదుగా పంపించనున్నట్లు పోలీసులు తెలిపారు. కోదాడ వద్ద విజయవాడ నుంచి హైదరాబాద్‌కు వెళ్లే వాహనాలను కోదాడ, హుజూర్‌నగర్, నేరేడుచర్ల, మిర్యాలగూడ, నల్గొండ, నార్కట్‌పల్లి మీదుగా వాహనాల రాకపోకలను మళ్లించనున్నారు.

**ఖమ్మం వెళ్లే వాహనాలు**

హైదరాబాద్ నుంచి ఖమ్మం వెళ్లే వాహనాలను టేకుమట్ల వద్ద నేషనల్ హైవే 365 బీబీ మీదుగా మళ్లిస్తారు. కోదాడ, మునగాల, గుంపుల మీదుగా సూర్యాపేటకు వచ్చే బస్సులు, ప్రజా రవాణా వాహనాలు ఎస్సారెస్పీ కెనాల్ మీదుగా బీబీగూడెం నుంచి చేరుకునేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సూర్యాపేట నుంచి కోదాడ వైపు వెళ్లే వాహనాలను కుడకుడ, ఐలాపురం, ఖమ్మం జాతీయ రహదారిపై నుంచి రాఘవాపురం స్టేజీ, నామవరం మీదుగా గుంజలూరు స్టేజీ వరకు మొత్తంగా మళ్లించి కోదాడ వైపు పంపనున్నారు.

**పార్కింగ్ ప్రదేశాలు**

సూర్యాపేట మీదుగా వచ్చే భక్తుల కోసం హెచ్‌పీ పెట్రోల్ బంకు నుంచి రాంకోటితండాకు వెళ్లే మార్గంలో వాహనాల కోసం పార్కింగ్ స్థలం ఏర్పాటు చేశారు. గరిడేపల్లి, పెన్‌పహాడ్ వైపు నుంచి వచ్చే వాహనాలను పాత కలెక్టర్? ఆఫీస్? వెనుక ఏర్పాటు చేసిన స్థలంలో నిలపాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. కోదాడ వైపు నుంచి వచ్చే వాహనాలను ఖాసీంపేట గ్రామం మార్గంలో ఉంచాల్సి ఉంటుంది. మోతె, చివ్వెంల మీదుగా జాతరకు వచ్చే భక్తులు తమ వాహనాలను చివ్వెంల మీదుగా మళ్లించి మున్యానాయక్‌తండా వద్ద(గట్టుకు వెనకాల) పార్కింగ్ స్థలం కేటాయించినట్లు ఎస్పీ సన్?ప్రీత్? సింగ్ వివరించారు.

**కొత్తగా అందుబాటులోకి వచ్చే సేవలు ఇవే**

మ్యుటేషన్లపై ఆర్డీవో, కలెక్టర్లకు చేసుకునే అప్పీళ్లు, భూ సమస్యలు, నిర్దిష్ట సమయంలో మ్యుటేషన్ పూర్తి చేయకుంటే దానంతట అదే పూర్తయ్యేలా సాంకేతికలో మార్పులు చేశారు.పార్ట్-బి కింద ఉన్న వారికీ యాజమాన్య హక్కులు కల్పించే విధంగా సాంకేతికతలో మార్పులు చేయగా, దరఖాస్తుల సమర్పణ, విచారణ నివేదికలు, అప్పీళ్లు తదితర ఆప్షన్లు ఉండనున్నాయి.పహాణీలో ఎప్పటికప్పుడు ఉన్నతీకరణ చేపట్టేలా, పట్టాదారు పేరే కాకుండా మరికొన్ని వివరాలను నిక్షిప్తం చేసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నారు.దరఖాస్తు చేసుకున్నా, చేసుకోకపోయినా ప్రభుత్వమే ఎసైన్డ్, లావుణీ పట్టాదారులకు పూర్తిస్థాయి హక్కులు జారీ చేసేందుకు కూడా ఆప్షన్ ఉండనున్నాయి. ధరణిలో ప్రస్తుతం ఉన్న 45 రకాల సమస్యలకు కొత్త చట్టం అమలులోకి వచ్చాక తహసీల్దార్లు మండల స్థాయిలో ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేయవచ్చు. ఇలా నమోదు చేస్తే జిల్లా స్థాయిలో కలెక్టర్ పరిష్కరిస్తారు. ఆ పరిష్కారంపై సంతృప్తి లేకపోతే ల్యాండ్ ట్రిబ్యునల్ లేదా సీసీఎల్ఏకు అప్పీల్ చేసుకునేలా ఆన్‌లైన్‌లో ఆప్షన్ ఏర్పాటు చేయనున్నారు.

**కొత్త చట్టంపై సెమినార్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన భూ భారతి చట్టంపై అవగాహన కల్పించేందుకు సెమినార్లను నిర్వహించాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నిర్ణయించినట్లు తెలుస్తోంది. దీనిలో భాగంగా 17, 18వ తేదీల్లో తొలి సెమినార్ హైదరాబాద్‌లో నిర్వహించడానికి రెవెన్యూ శాఖ సిద్ధమవుతోంది. ధరణి స్థానంలో తీసుకొచ్చిన కొత్త చట్టం ఆర్వోఆర్-2025, ఆర్వోఆర్ - 2020, భూ- భారతిపై సెమినార్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారని సమాచారం.

## 'లక్ష కడితే రోజుకు రూ.6 వేలు'

**- రూ.150 కోట్లతో ఉడాయింపు**



**టీ మీడియా, ఫిబ్రవరి 11 ,నెల్లూరు:** స్టాక్ మార్కెట్, ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరిట కేటుగాళ్లు ఓ భారీ స్కామ్ చేసి ఉడాయించారు. నాలుగు నెలల కిందట ఆ గ్రామంలో పెద్ద భవనం అద్దెకు తీసుకున్నారు. స్టాక్ మార్కెట్, ఆన్?లైన్ ట్రేడింగ్ అంటూ వేలాది మందిని మోసం చేశారు. అందులో అమాయకులే కాకుండా ఉపాధ్యాయులు, పోలీస్ అధికారులు కూడా మోసపోయినవారిలో ఉన్నారు. రెండేళ్లలో సుమారు రూ.150 కోట్లుపైగా వసూలు చేశారు. అనంతరం గుట్టుచప్పుడు కాకుండా కార్యాలయం ఎత్తివేయడంతో బాధితులు ఆందోళన చెందుతున్నారు. ఈ ఘటన నెల్లూరు జిల్లాలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.

లక్షల్లో సమర్పించుకున్న అమాయకులు జిల్లాలోని కావలి పట్టణ సమీపంలోని మర్రిచెట్టు గిరిజన కాలనీలో రెండేళ్ల క్రితం ఓ భవనం అద్దెకు తీసుకుని కార్యకలాపాలు ప్రారంభించిన కేటుగాళ్లు లక్ష రూపాయలు కడితే రోజుకు రూ. 6 వేలు ఇస్తామంటూ నమ్మబలికారు. అత్యాశకు పోయిన ప్రజలు వారి మోసాలు గ్రహించలేక లక్షల్లో సమర్పించుకున్నారు. ఉన్నట్టుండి కార్యాలయం మూసివేయడంతో బాధితులు లబోదిబోమంటున్నారు.కమీషన్ ప్రాతిపదికన ఏజెంట్లను కూడా నియమించుకుని కావలి చుట్టుపక్కల గ్రామాల్లో అనేక మందికి ఎరవేశారు. అనేక మంది స్థిరాస్తులు కూడా విక్రయించి డబ్బులు డిపాజిట్ చేశారు. రెండేళ్లలో సుమారు రూ.150 కోట్ల మేర వసూలు చేశారని వాపోతున్నారు. బాధితుల్లో ఉపాధ్యాయులు, పోలీసులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే కొందరు పోలీసు అధికారులు గొలుసుకట్టు వ్యాపారం గురించి ముందే తెలుసుకుని నిర్వాహకుల వద్ద వసూళ్లకు పాల్పడ్డారనే ఆరోపణలున్నాయి. బాధితుల ఫిర్యాదుల మేరకు కార్యాలయం వద్దకు కావలి డీఎస్పీ శ్రీధర్ సిబ్బంధితో కలసి వచ్చారు. ఆ కార్యాలయం తలుపులను పగలగొట్టి లోపల దస్త్రాలను స్వాధీన పరుచుకున్నారు.

## సివిల్స్ అభ్యర్థులకు మాక్ ఇంటర్వ్యూలు



**టీ మీడియా, ఫిబ్రవరి 11 ,హైదరాబాద్:**ప్రతిష్టాత్మక సివిల్ సర్వీసెస్ మౌఖిక పరీక్షకు హాజరవుతున్న అభ్యర్థుల కోసం ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి పర్యవేక్షణలో మంగళవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో మాక్ ఇంటర్వ్యూలను నిర్వహించారు.సింగరేణి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకం కింద సివిల్స్ ప్రిలిమినరీ పాసైన వారికి లక్ష రూపాయల ప్రోత్సాహం, మెయిన్స్ లోనూ విజయం సాధించిన వారికి మరో లక్ష రూపాయల ప్రోత్సాహాన్ని అందించిన విషయం తెలిసిందే.ఈ పథకంలో భాగంగానే ఇంటర్వ్యూలకు ఎంపికైన వారికి మాక్ ఇంటర్వ్యూలను నిర్వహించి వారిలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఇందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మార్గనిర్దేశంలో సీనియర్ అధికారుల నేతృత్వంలో నమూనా మౌఖిక పరీక్షలను నిర్వహిస్తున్నారు.అభ్యర్థుల నుంచి వస్తున్న విజ్ఞప్తుల మేరకు గత 15 రోజుల నుంచి ఆన్లైన్ పద్ధతిలో మాక్ ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నారు. వీటిల్లో సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్, కామారెడ్డి ఎస్పీ సింధూ శర్మ ప్యానెల్ సభ్యులుగా వ్యవహరించారు.మంగళవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్, తెలంగాణ ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ ఫారూఖీ, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్యానెల్ లో మాక్ ఇంటర్వ్యూలు జరిగాయి.ప్యానెల్ సభ్యులు ఒక్కొక్క అభ్యర్థిని వివిధ అంశాలపై ప్రశ్నలు అడిగారు. అనంతరం తుది ఇంటర్వ్యూను ఎలా ఎదుర్కోవాలి ? అన్న అంశంపై పలు కీలకమైన సూచనలు చేశారు. ఆత్మ విశ్వాసంతో సిద్ధం కావాలని, సందేహాలను నివృత్తి చేయడానికి తాము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని భరోసా ఇచ్చారు.అభ్యర్థుల విజ్ఞప్తుల మేరకు రానున్న రోజుల్లో మరిన్ని మాక్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా మాక్ ఇంటర్వ్యూల్లో పాల్గొన్న అభ్యర్థులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం తమను ప్రోత్సహించడం కోసం రెండు విడతలుగా ఆర్థిక సాయం చేయడమే కాకుండా ఇప్పుడు మాక్ ఇంటర్వ్యూలను నిర్వహించడం, అలాగే తెలంగాణ భవన్ లో ఉండటానికి ఏర్పాట్లు చేయడానికి ముందుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

**రూ.15.48 లక్షల కోట్ల మేర**

## మూలధన వ్యయాలు

చెప్పారు. కేంద్ర బడ్జెట్‌పై లోక్‌సభలో జరిగిన చర్చకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం సమాధానాలు ఇచ్చారు. దేశ ఆర్థిక వృద్ధిలో వేగం తగ్గకూడదంటే ప్రభుత్వం వైపు నుంచి తగిన చర్యలు అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. ఆ దిశగానే తమ కసరత్తు జరుగుతోందన్నారు.

**రాష్ట్రాలకు రూ.25.01 లక్షల కోట్లు**

'వచ్చే ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యలోటు 4.4 శాతానికి మించకూడదని లక్ష్యంగా పెట్టుకున్నాం. అందుకే భారత ప్రభుత్వం తీసుకునే రుణాలను రెవెన్యూ వ్యయాల కోసం వెచ్చించడం లేదు. మూలధన ఆస్తులను తయారు చేయడంపై ఫోకస్ పెట్టాం. 2025-26లో రంగాలవారీగా పరిశీలిస్తే వ్యవసాయ రంగానికి రూ.1.71 లక్షల కోట్లు, గ్రామీణ వికాసం కోసం రూ.2.67 లక్షల కోట్లు, అర్బన్ డెవలప్‌మెంట్ అండ్ ట్రాన్స్‌పోర్ట్‌కు రూ.6.45 లక్షల కోట్లు, ఆరోగ్యం, విద్యా రంగాలకు రూ. 2.27 లక్షల కోట్లు, రక్షణ రంగానికి రూ.4.92 లక్షల కోట్లను కేటాయిస్తాం' అని ఆర్థికమంత్రి వివరించారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రాలకు సంబంధించిన కేటాయింపుల్లో ఎలాంటి కోతలూ ఉండవని ఆమె తేల్చి చెప్పారు. వారికి రూ.25.01 లక్షల కోట్లను తప్పకుండా అందిస్తామన్నారు.

**బడ్జెట్ రూపకల్పన పెద్ద సవాల్‌గా**

'ఈసారి చాలా అస్థిర పరిస్థితుల నడుమ బడ్జెట్‌ను దేశ ప్రజల ముందుకు తీసుకొచ్చాం. ఎందుకంటే ప్రస్తుతం అంతర్జాతీయంగా ఆర్థిక వాతావరణం సంక్లిష్టంగా ఉంది. ద్రవ్యోల్బణం వెంటాడుతోంది. గత పదేళ్లలో అనూహ్యంగా మారిపోయిన ప్రపంచ కాలమాన పరిస్థితులు బడ్జెట్ రూపకల్పనను పెద్ద సవాల్‌గా మార్చాయి. అయినప్పటికీ మన దేశ అభివృద్ధి అవసరాలు, ఆర్థిక ప్రాధాన్యతలను బ్యాలెన్స్ చేస్తూ బడ్జెట్‌కు రూపకల్పన చేశాం. ప్రస్తుతం దేశంలో ఆహార ద్రవ్యోల్బణం మోస్తరు స్థాయిలోనే ఉంది. ద్రవ్యోల్బణ నిర్వహణకు మా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోంది. రిటైల్ ద్రవ్యోల్బణం ప్రస్తుతానికి కట్టడి చేయగలిగిన 2- 6 శాతం పరిధిలోనే ఉంది' అని ఆర్థిక మంత్రి నిర్మల చెప్పారు.

## బిఆర్ఎస్ నేత తాతా మధుకు బోనాలతో స్వాగతం



**టీ మీడియా,ఫిబ్రవరి11,సింగరేణి(కారేపల్లి) :** అధ్యాత్మిక భావం సేవా భావాన్ని పెంపోందిస్తుందని ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధు అన్నారు. మంగళవారం కారేపల్లి మండలం కొత్తతండాలో అంజనేయస్వామి ఆలయ ప్రధమవార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరైనారు. ఆయనకు గ్రామస్తులు భోనాలు, మంగళహారతులతో ఘనంగా స్వాగతం ఫలికారు. భోనాల ఊరేగింపులో మహిళలతో కలిసి పాల్గన్నారు. ఆలయ నిర్వాహణ కమిటీ సభ్యుడ్కెన సోసైటీ ఉపాధ్యక్షులు దారావత్ మంగీలాల్ - అచ్చమ్మ దంపతుల ఆధ్వర్యంలో పూజాతంతును అర్చకులు సురేష్ శర్మ నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామస్తులకు ఎమ్మెల్సీ తాతా మధు శుభాకాంక్షలు తెలిపారు. కొత్తతండా గ్రామస్తులు ఐక్యంగా కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్‌జిల్లా నాయకులు తోటకూరి పిచ్చయ్య, ముత్యాల వెంకటప్పారావు, సోసైటీ చ్కెర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, ఆత్మ కమిటీ మాజీ చ్కెర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ ఎంపీపీ బానోత్ దేవ్లానాయక్, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సోసైటీ డ్కెరక్టర్ అడ్డగోడ ఐలయ్య, మాజీ ఎంపీటీసీ దారావత్ పాండ్యానాయక్, బీఆర్ఎస్ నాయకులు అడపా పుల్లారావు, చాగంటి కోటయ్య, మండెపూడి కోటి గ్రామపెద్దలు భూక్యా బాలాజీ, అజ్మీర శంకర్, బాదావత్ రాందాస్. తేజావత్ సంతు, బాదావత్ శ్రీను, మాలోత్ మోహన్ అజ్మీర సక్రు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు సన్మానం చేయడం గొప్ప వరం

**అఖిలపక్ష ఐక్యవేదిక**



**టీ మీడియా, ఫిబ్రవరి 11, వనపర్తి బ్యూరో :** సమాజానికి అక్కరకు వచ్చే మేధావులు, ఉపాధ్యాయులకు సన్మానం చేయడం మాకు లభించిన గొప్ప వరం. అలాగే ప్రజాసేవ పేరుతో అవినీతి చేసే అక్రమార్కులకు సన్మానం చేయడం సిగ్గుచేటు అని అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు అరోపించారు.మంగళవారం రాష్ట్రపతి అవార్డు గ్రహీత గణిత అవధాని, రిటైర్డ్ టీచర్ అనంతప్ప యాదవ్ ను, ప్రముఖ కార్టూనిస్టు ను బుధవారం రవీంద్ర భారతిలో రాష్ట్రస్థాయి పురస్కారం పొందనున్న, రిటైర్డ్ టీచర్ శేషి రెడ్డిని అఖిలపక్ష ఐక్యవేదిక వేదిక నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ తో పాటు, టిడిపి రాష్ట్ర నాయకులు కొత్త గొల్ల శంకర్, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, బి.ఆర్.ఎస్ నాయకులుఉ బొడ్డుపల్లి సతీష్, బిసి నాయకులు గౌని గాడి యాదయ్య, శివకుమార్, మోహన్ గౌడ్, విజేత రాములు, వెంకటేష్, నాగరాజు, రామస్వామి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక భావం సేవాభావాన్ని పెంపోందిస్తుంది



**టీ మీడియా ఫిబ్రవరి 11 ఆత్మకూరు** మక్తల్ నియోజకవర్గం అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో ఇండ్ల స్థలాలు ఇవ్వాలంటూ సీపీఎం ఆధ్వర్యంలో మండల కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఆందోళన చేపడుతున్న వారితో మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి చర్చించి, దుంపాయికుంటలోని భూమినీ సర్వే చేయించి, లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. మండల తహశీల్దార్ తో మాట్లాడి, కొంతమందితో కూడిన కమిటీని ఏర్పాటు చేసి, త్వరిత గతిన ఈ సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత సంఘం చైర్మన్ నాగరాజ్ గౌడ్ , ఎన్ ఆర్ ఐ కోర్ కమిటీ సభ్యులు పోలీస్

## పోలింగ్ బూత్ ల జాబితా విడుదల



**టీ మీడియా, ఫిబ్రవరి 11 ,ఆత్మకూరు:**ఆత్మకూరు మండల కేంద్రంలో మంగళవారం మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీవో శ్రీ రామ్ రెడ్డి త్వరలో నిర్వహించబోయే జెడ్పిటిసి ,ఎంపిటిసి పోలింగ్ బూత్ కేంద్రాల జాబితాలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పోలింగ్ బూత్లపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే 13వ తేదీలోపు తెలపాలని, అదే రోజు అన్ని పార్టీలతో అఖిల పార్టీల సమావేశం నిర్వహించబడునని, 14న జిల్లా కలెక్టర్ పోలింగ్ బూతుల సవరణ పూర్తి చేస్తారని, 15వ తేదీన తుది పోలింగ్ జాబితా విడుదల చేయను నట్టు ఎంపిటివో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాసెసింగ్ యూనిట్ భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే



**టీ మీడియా, ఫిబ్రవరి 11,మేడ్చల్** :రైతును రాజును చేయాలనే లక్ష్యంతో మంగళవారం రోజు మేడ్చల్ నియోజకవర్గం మేడ్చల్ మండలం పూడూర్ గ్రామంలో 4.70కోట్ల రూపాయల నిధులతో నిర్మాణం చేపట్టిన కూరగాయలు, పండ్లు ప్రాసెసింగ్ యూనిట్ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో చామకూర మల్లారెడ్డి మాజీ మంత్రివర్యులు మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు పాల్గొని భవనం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి ప్రాసెసింగ్ యూనిట్లు చాలా ఉపయోగకరమైనది అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.